# “యేసుతో నేనేమి చేతును?”

## చదువుటకు నియమించినవి #37

VII. ప్రభువు పరిచర్యలో చివరి వారం (కొనసాగింది).

H. శుక్రవారం : యేసు మరణ దినం (కొనసాగింది).

5. పేతురు ఎరుగననుట (మత్తయి 26:58, 69–75; మార్కు 14:54, 66–72; లూకా 22:54బి–62; యోహాను 18:15–18, 25–27).
6. యూదులచే “తీర్పు” (మూడవ అంచె): సన్‌హెడ్రిన్‌చే మరణశిక్ష విధింపబడుట (మత్తయి 27:1, 2; మార్కు 15:1; లూకా 22:66–23:1; యోహాను 18:28).
7. రోమీయులచే తీర్పు:

ఎ. మొదటి అంచె: పిలాతు ఎదుట (నిర్దోషిగా కన్పించారు) (మత్తయి 27:11–14; మార్కు 15:2–5; లూకా 23:2–7; యోహాను 18:28–38).

## పరిచయం

ఈ పాఠంలో,[1] క్రీస్తు తీర్పులో నిలిచియుండడాన్ని కొనసాగించి చదువుదాం. పిలాతు ఎదుట క్రీస్తు తీర్పుకై నిలిచినప్పుడు, “... క్రీస్తు అనబడిన యేసును ఏమి చేతును?” అని అతడు జనసమూహము నడిగాడు (మత్తయి 27:22). తొలిగా పలికినప్పుడెంతో నేటికిని అది అంతే ప్రాధాన్యతను కలిగియుంది. యేసును గూర్చి నేర్చుకున్న ప్రతి ఒక్కరు ఈ ప్రశ్నకు బదులు చెప్పవలసియుంది.

కొందరు దానికి ఎలా స్పందించారో ముందుగానే చూచాం. ఉదాహరణకు, యూదా “నేను ఆయనను అమ్ముకుంటాను” అన్నట్టు ప్రవర్తించాడు. పలుకుబడికి, భోగాలకు, లేక సొత్తుకొరకు – నేటికిని కొందరు స్వార్థపరమైన లక్ష్యసాధనలకొరకు ప్రభువును “అమ్ముకొంటున్నారు.”[2] మరికొందరైతే, ముప్పది వెండి నాణెముల కంటెను యింకా తక్కువ “వెలకు” ఆయనను అమ్ముతున్నారు!

క్రీస్తును గూర్చిన విచారణలను మనం పరిశీలన చేస్తూ ఉండగా, “యేసుతో నేనేమి చేతును?” అని పలువురు అడిగిన ప్రశ్నకు నేను మాటిమాటికి మననం చేస్తాను. “యేసుతో నేనేమి చేశాను?” అని ప్రతి ఒక్కరు ప్రశ్నించుకోవాలనేది యిందులో నా ఉద్దేశమైయుంది.

# పేతురు ఎరుగననుట[3]

## (మత్తయి 26:56-58, 69-75; మార్కు 14:54, 66-72; లూకా 22:54-62; యోహాను 18:15-18; 25-27)

గత పాఠంలో, ప్రభువైన యేసు తోటలో ప్రార్థించడాన్ని, ఆయన బంధింపబడడాన్ని, మరియు యూదుల "విచారణ"లో తొలి అంచను చూచాం. ఈ పాఠాన్ని ప్రారంభిస్తుండగా, ప్రభువు బంధింపబడిన సమయానికి వెళ్లడం అవసరం.

క్రీస్తు బంధింపబడినప్పుడు, "శిష్యులందరు ఆయనను విడిచి పారిపోయిరి" (మత్తయి 26:56). అయినా, క్రీస్తు తోడుకొనిపోబడినప్పుడు, దూరము నుండి ఆయనను పట్టుకొనినవారి వెంట పేతురు యోహానులు[4] వెళ్లారు. ప్రధానయాజకుని యింటికి వారు వచ్చేవరకు[5] అలా జరిగింది. (మార్కు 14:54; యోహాను 18:15; లూకా 22:54). ప్రధానయాజకుని యింటివారికి యోహాను ఎరుకైనవాడైనందున[6] ప్రాంగణంలో ప్రవేశించడానికి అనుమతి దొరికింది (యోహాను 18:15). సన్‌హెడ్రిన్ కూడేదానికి సమీపంగానే ఈ ప్రాంగణం ఉంది (మార్కు 14:65, 66 చూడు). యోహాను పలుకుబడివలన పేతురు కూడా ప్రవేశానికి అనుమతిని పొందగలిగాడు (యోహాను 18:16, 17 చూడు).[7]

వెలుపల చలిగా ఉన్నందున, చలిమంట వేయబడింది (యోహాను 18:18; లూకా 22:25). అక్కడ జనానికి తాను చెందినవాడైనట్టు నటన చేస్తూ, బంధించిన యేసు విషయమై "మేమవునో చూడవలెనని" (మత్తయి 26:58) పేతురు మంట వద్ద కూర్చుండి యున్నాడు.[8] అక్కడ చలికాచుకొనుచుండిన వారిలో తమ యజమానుని బంధించిన ఉద్యోగులున్నారు (మార్కు 14:54; యోహాను 18:18).

తన శిష్యులు తన్ను విడిచిపోతారని ఆ సాయంకాలమే ప్రభువు ప్రవచించారు (మత్తయి 26:31). "నీ విషయమై అందరు అభ్యంతరపడినను నేను ఎప్పుడును అభ్యంతరపడనని" పేతురు ఆయనతో చెప్పాడు (మత్తయి 26:33). "యేసు అతని చూచి – ఈ రాత్రి కోడికూయకమునుపే,[9] నీవు నన్ను ఎరుగనని ముమ్మారు చెప్పెదవని నీతో నిశ్చయముగా చెప్పుచున్నాననెను" (మత్తయి 26:34).

ఎరుగననడంలో మొదట రావడానికి ఎక్కువ సమయం లేదు.[10] ద్వారమునొద్ద కావలియున్న యొక చిన్నది "నీవును ఈ మనుష్యుని శిష్యులలో ఒకడవు కావా?" (యోహాను 18:17ఎ) అని చెప్పగా, పేతురు వెంటనే "కాననెను" (యోహాను 18:17బి). అయితే ఈ జవాబు ఆ చిన్న దానిని తృప్తిపరచనట్టుంది. ఆ మంటవెలుగులో ఆ చిన్నది అతని తేరిచూచి (లూకా 22:56ఎ), "– వీడును అతనితోకూడ ఉండెనని చెప్పెను" (లూకా 22:56బి). అతని "నిదానించిచూచి – నీవును నజరేయుడగు ఆ యేసుతో కూడ ఉండినవాడవు కావా? అనెను" (మార్కు 14:67; మత్తయి 26:69 చూడు). "అందుకతడు – నేనుండలేదు; నీవు చెప్పు సంగతి నాకు తెలియదని అందరి యెదుట అనెను" (మత్తయి 26:70); "–అమ్మాయీ, నేనతని నెరుగననెను" (లూకా 22:57); "ఆయన ఎవడో నేనెరుగను; నీవు చెప్పినది నాకు బోధపడలేదని" (మార్కు 14:68)

చెప్పెను.

ఆ అపొస్తలుడు త్వరపడి చలిమంటవద్ద నుండి లేచి, త్వరపడి "నడవలోనికి వెళ్లెను" (మత్తయి 26:71). అక్కడ అతడు వరండా[11] నీడను నిలిచియుండగలడు (మార్కు 14:68).[12] అయినా ఆ యువతి అతని వెంటవెళ్లి, "–వీడు వారిలో ఒకడని దగ్గర నిలిచియున్నవారితో మరల చెప్పసాగెను" (మార్కు 14:69). మరొక పని కత్తె ముందు అన్న యువతితో ఏకీభవించి, "–వీడును నజరేయుడగు యేసుతో కూడ ఉండెనని" (మత్తయి 26:71; లూకా 22:58) అక్కడి వారితో చెప్పగా, "అతడు ఒట్టుపెట్టుకొని,[13] – నేనుండ లేదు; ఆ మనుష్యుని నేనెరుగనని మరల చెప్పెను" (మత్తయి 26:72; లూకా 22:58బి). ఎరుగననుట యిది రెండవ సారి.

మనం యిక్కడ ఆగి, "పేతురు యేసును ఎందుకు ఎరుగనన్నాడో" అడగాలి. ఆ జాలరి అంత తేలికగా భయపెట్టబడేవాడుకాడు, అతడు తన ధైర్యాన్ని తోటలో చాటుకున్నాడు. యేసు శత్రువులచే చుట్టబడియుండే న్యాయస్థాన ఆవరణంలోనికి వచ్చుటలో అతడు తన ధైర్యాసాహసాన్ని ప్రదర్శించుకున్నాడు. గనుక ప్రశ్నకు ఖచ్చితమైన జవాబు మనం చెప్పజాలం. అయితే ఈ సంగతిని ఆలోచించు: పేతురు తబ్బిబ్బు చెందియుండవచ్చు, లేక అతడు సందేహంతో పోరాడుతున్నాడు. ఒక విషయానికి, యేసు బంధింపబడతాడనిగాని, విచారింపబడతాడని గాని, మరియు చంపబడతాడని గాని – మెస్సీయ భావాన్ని గూర్చిన ముందున్న తప్పుడు ఆలోచనలకు యిది జతకూడ లేదు (మత్తయి 16:22). తన యజమానుడు తనను కత్తి ఎందుకు ఉపయోగింప నియ్యలేదో అతనికి అర్థం కానిది మరొకటైయుండవచ్చు (మత్తయి 26:52). సహజంగానే ధైర్యవంతుడైన ఈ వ్యక్తి కోర్టు ఆవరణకు వెళ్లే సరికి, బలహీనుడై బహు దుర్బలుడై ఉన్నాడు.[14]

ఒక గంటసేపు అపొస్తలుని జోలికి ఎవరూ పోనట్టున్నారు. అయితే యిప్పుడు ఒక పురుషుడు నిగ్గదీస్తూ – "నిజముగా వీడును అతనితో కూడ ఉండెను, వీడు గలిలయుడని దృఢముగా చెప్పెను. అందుకు పేతురు – ఓయీ, నీవు చెప్పినది నాకు తెలియదనెను" (లూకా 22:59, 60ఎ). అక్కడ నిలిచియున్నవారు పేతురు నొద్దకు వచ్చి – "నిజమే, నీవును వారిలో ఒకడవే నీ పలుకు నిన్ను గూర్చి సాక్ష్యమిచ్చుచున్నదని అతనితో చెప్పిరి" (మత్తయి 26:73). గలిలయుల మాటలు కొంచెం యాసగా ఉంటాయి. ఆ గుంపులో మల్కుకు బంధువుడొకడున్నాడు (యోహాను 18:10). "నీవు తోటలో అతనితో కూడ ఉండగా నేను చూడలేదా? అని చెప్పినందుకు" (యోహాను 18:26 చూడు), పేతురు "–ఆ మనుష్యుని నేనెరుగనని చెప్పి శపించుకొనుటకును ఒట్టుపెట్టుకొనుటకును మొదలుపెట్టెను" (మత్తయి 26:74ఎ). ఇది మూడవసారి ఎరుగననెను.

"అతడింకను మాటలాడుచుండగా వెంటనే కోడి కూసెను"[15] (లూకా 22:60బి; మత్తయి 26:74బి; యోహాను 18:27బి)–ఇదంతా ప్రభువు ముందుగా చెప్పినట్టే జరిగింది. "అప్పుడు ప్రభువు తిరిగి పేతురువైపు చూచెను" (లూకా 22:61ఎ). ప్రభువు పేతురును చూడడం ఎలా తటస్థపడిందో తెలియదుగాని, ప్రభువు చూపును నీవు ఊహించగలవా? ఎన్ని రకములైన ఉద్వేగాలను అది వ్యక్తపరచియుంటుందో! ఏది

యెలాగున్నా, అపొస్తలుడైన పేతురు, "-నేడు కోడి కూయక[16] మునుపు నీవు ముమ్మారు నన్ను ఎరుగనందువని ప్రభువు తనతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొని వెలుపలికి పోయి సంతాపపడియేడ్చెను" (లూకా 22:61బి-62).

"యేసుతో నేనేమి చేతును?" అనే ప్రశ్నకు జవాబుగా, "నేనాయనను ఎరుగ నందును" అని నీవెప్పుడైనా బదులిచ్చావా? ప్రభువు కొరకు ఆయన వాక్యము కొరకును నిలువవలసిన చోటు - అసౌకర్యంగా ఉన్నట్టు నిన్ను నీవే కనుగొన్నావా?[17] అదెన్నడు జరుగదని నీవు తలంచకు; పేతురు పతనమైనప్పుడు, మనం కూడ పతనంకాగలం (1 కొరింథీ. 10:12 చూడు).

కేవలం అపజయమే అంతం కాదని కూడ పేతురు కథ మనకు తెలుపుతుంది. ఈ సంగతిని గూర్చి మరి ఎక్కువగా తరువాత పాఠంలో చెప్పుతాం.

## సన్‌హెడ్రిన్‌వారు తప్పుమోపడం

## (మత్తయి 27:1, 2; మార్కు 15:1; లూకా 22:66-23:1)

ప్రభువు విచారణ చేయబడుతున్న వివరణకు తిరిగివద్దాం. అలా మనం చేసినప్పుడు, "యేసుతో నేనేమి చేతును?" అనే ప్రశ్నకు మరొక జవాబు కనుగొంటాం: "మేమతనిపై తప్పుమోపుతాం" అని అన్నట్టు సన్‌హెడ్రిన్ (యూదుల మహాసభ) అంది!

కయప యింట ఆ రాత్రి సన్‌హెడ్రిన్ కూడిక చట్ట విరుద్ధం కాకున్నా,[18] అది సక్రమముకానిదైయుంది. మరు ఉదయం కాబోతుంది (మార్కు 15:1ఎ; లూకా 22:66 చూడు). మహాసభలోని న్యాయాధిపతులు "విచారించేగదిలోనికి" క్రీస్తు కొనిపోబడ్డారు[19] (లూకా 22:66).

మహా సభలోని సభ్యులకు[20] రెండు రకాలైన ఉద్దేశాలున్నాయి. మొదటిది, రాత్రిలో వారు తీర్మానించిన మరణదండన పద్ధతి ప్రకారం స్థిర పరచవలసియుంటుంది, "నీవు క్రీస్తు వైతే మాతో చెప్పుమనిరి" (లూకా 22:67ఎ; మత్తయి 26:63 చూడు). "అందుకాయన-నేను మీతో చెప్పినను మీరు నమ్మరు. అదియు గాక నేను మిమ్మును అడిగినయెడల మీరు నాకు ఉత్తరము చెప్పరు"[21] అని అన్నారు (లూకా 22:67బి, 68). "మీరు నన్ను నమ్మరు లేక నా/వాదనను చెప్పుకోనియ్యరు" అన్నట్టు LB పేరా ఫ్రేజ్ లో ఉంది. తరువాత, ఎలాగైన. "మనుష్యకుమారుడు" అనే మెస్సీయ బిరుదు తనకు చెందుతుందని యేసు సూచించారు (లూకా 22:69).[22] తనకు దైవత్వముందని క్రీస్తు చెప్పిన మాటలకు సభవారు మండిపడి: "-అట్లయితే నీవు దేవుని కుమారుడవా?" (లూకా 22:70ఎ) అని అడుగగా, "ఆయన - మీరన్నట్టు నేనే ఆయనను అని వారితో చెప్పెను"[23] (లూకా 22:70బి). అందుకు వారు, "మనకిక సాక్షులతో పని ఏమి?[24] మనము అతని నోటిమాట వింటిమి గదా అని చెప్పిరి" (లూకా 22:71).

రెండవ విషయం కూడా సెటిల్ చేయాలి.[25] దేవదూషణ చేశారన్న నేరం మీద వారాయనకు మరణ శిక్ష విధించారు (మత్తయి 26:65, 66). అయితే వారు దానిని అమలు పరచలేరు (యోహాను 18:31).[26] దేవదూషణ వంటి మత సంబంధమైన ఏ

సంగతులును రోమా అధిపతి పట్టించుకోడు గనుక, అధికారిని ఒప్పించే రాజకీయమైన ఒక నేరాన్ని వారు కల్పించవలసియుంటుంది. వారు ఈ పని చేసిన పిమ్మట (లూకా 23:2 చూడు), "వారందరును లేచి పిలాతునొద్దకు తీసికొని" పోయారు (లూకా 23:1; మత్తయి 27:2).[27]

విషాదకరంగా, సన్‌హెడ్రిన్ జవాబు, "అతడు నేరస్థుడని అధికారుల యొద్ద అంటాం" అనేది నేటికిని వినిపిస్తుంది. యేసు నిజముగా దేవుని కుమారుడనే రుజువును మహా సభ సభ్యులవలెనే నేడును కొందరు సీరియస్‌గా ఆలోచింప నిష్టపడడం లేదు. వారి అవిశ్వాసములో, తన జీవితాన్ని గూర్చి బైబిలు వాస్తవాలను చంపివేసి, గలిలయనుండి వచ్చిన ఒక సాధారణమైన బోధకునిగా ఆయనను చిత్రిస్తారు. ఆలాటి శీలవిహీనమైన ఒక పాత్ర చరిత్ర త్రోవనే మరల్చగలిగినట్టయితే, సందేహవాదులు నిరాకరించే బైబిలు అద్భుతాలకంటెను అది బహుగొప్ప అద్భుతమైయుండాలి! యేసు దేవుని కుమారుడని మనమందరం అంగీకరించాలని, "నేను ఆయనపై నేరం మోపుతాననే దోషం మనలో ఎవరును చేయకూడదని నా ప్రార్థనయైయుంది."

## పిలాతు యొక్క సందిగ్ధావస్థ
## (మత్తయి 27:11-14; మార్కు 15:2-5; లూకా 23:1-7; యోహాను 18:28-38)

సన్‌హెడ్రిన్ ప్రతినిధులు ప్రభువైన యేసును "పిలాతుకు అప్పగిస్తారు" (లూకా 23:1). పొంతిపిలాతు యూదయ (లూకా 3:1) సమరయకు ప్రస్తుతం రోమా అధిపతియై యున్నాడు.[28] గవర్నరు యొక్క ప్రాథమికమైన బాధ్యతలు శాంతిగా ఉంచడం, రోముకు పన్నులు వసూలు చేయడమునైయున్నాయి. రుచికరముకాని మరియొక బాధ్యతయు అతనికి ఉంది: "ప్రజల సొంత ప్రభుత్వం (ఈ సందర్భంలో సన్‌హెడ్రిన్) చే మరణదండన విధింపబడినప్పుడు, దానిని చట్టంగా అమలు చేయవలసిన అధికారంగలవాడై యున్నాడు."[29]

యెరూషలేములోని[30] పిలాతు అధికార మందిరమునకు ఆ నాయకులు యేసును తోడుకొని వచ్చినప్పుడు అది యింకను ప్రాతఃకాల సమయం[31] (యోహాను 18:28ఎ). "ప్రేతోరియం" గ్రీకునుండి లాటిన్ భాషలోని పదం. స్థానిక రోమా గవర్నరు అధికార నివాసంగా సూచించబడింది (అపొ. 23:35) దైవప్రేరేపితము కాని పారంపర్యం ప్రకారం, యెరూషలేములోని అధికారమందిరము (కాజల్ ఆంటోనియ) ఆంటోనియ కోటలో ఉన్నట్టు చెప్పబడింది. దేవాలయపు కాంప్లెక్స్‌లో వాయువ్యపు మూలలో యిది ఉండేది.[32] పట్టణానికి పశ్చిమ దిశలో ఉన్న మహాహేరోదు యొక్క రాజభవనంలో పిలాతు నివసించుచుండినట్టు కొందరు అనుకొంటున్నారు,[33] "పస్కా పండుగలో ఉద్రిక్తత ఉండడం సహజం గనుక పిలాతు దేవాలయానికి సమీపంలో ఉండడం అవసరం. ఆ సమయంలో సర్వకార్యకలాపానికి కేంద్రం దేవాలయం గనుక యేసును విచారించడానికి గాను

ఆంతోనియ కోట సముచితముగా ఉంటుంది."[34]

అధికారమందిరము (ప్రేతోరియం) అన్యజనుల ప్రాంగణానికి సంబంధించినది; యూదా మతాధికారులు "మైలపడకుండ పస్కాను భుజింపవలెనని,[35] అధికారమందిరము లోనికి వెళ్లలేదు" (యోహాను 18:28బి). ముందటి "సాయంకాలము పస్కాను" వారు భుజించియుండినందున (మత్తయి 26:17-19; మార్కు 14:12, 14, 16; లూకా 22:8, 11, 13, 15), "పస్కా" అనే ఈ భోజనం, ఆ ఎనిమిది దినాల్లో తినవలసిన దానికి సంబంధించి యుండవచ్చు.[36] వేషధారులైన ఆ నాయకులు నిర్దోషియైన మనిషికి మరణ దండన విధించడానికి వెనుకాడలేదు గాని, "ఆచార సంబంధమైన అపవిత్రతలో" మాత్రం వారు రిస్క్ తీసికోరట (యోహాను 18:28; NIV).

యూదుల యొక్క ప్రతినిధుల సముదాయం ఒక ఖైదీని తీసికొని వచ్చిరని పిలాతుకు తెలిసినప్పుడు, అతడు వారియొద్దకు వెళ్లి, "ఈ మనుష్యుని మీద మీరు ఏ నేరము మోపుచున్నారనెను?" (యోహాను 18:29).[37] కేవలం వారు విన్నవించుకొంటున్నారు గనుక అధిపతి యేసుకు మరణ శిక్ష విధించేలా యూదా మత నాయకులు ప్రయత్నించారు (యోహాను 18:30). యూదులతో సహకరించాలనే అభిలాష పిలాతుకు ఉండాలనే భావనను వారు కనుపరచారు; కాని అలా అడగడం సమంజసంగా లేదు, "-మీరతని తీసికొని పోయి మీ ధర్మశాస్త్రము చొప్పున అతనికి తీర్పు తీర్చుడని" (యోహాను 18:31ఎ) పిలాతు చెప్పి వారి ఆలోచనతో సమ్మతించలేదు.

వారు యేసును గవర్నరు (అధిపతి) యొద్దకు ఎందుకు తోడుకొని వచ్చారో వెంటనే తెలిపారు: "ఎవనికిని మరణశిక్ష విధించుటకు మాకు అధికారములేదని అతనితో" అన్నారు (యోహాను 18:31బి). యూదులకు కొన్ని రాయితీలు యివ్వబడ్డాయి కాని,[38] "జీవ మరణముల హక్కు మాత్రం రోమా ప్రభుత్వం తన చేతుల్లో పెట్టుకుంది."[39] యూదులకు ఈ అధికారం లేకపోవడం వలన, "యేసు తాను ఎట్టి మరణము పొందబోవునో దానిని సూచించి చెప్పిన మాట నెరవేరె"నని యోహాను తెలిపాడు (యోహాను 18:32). యూదులు మరణ శిక్ష విధించే రూపం రాళ్లతో కొట్టడం (అపో. 7:58 చూడు), రోమీయులైతే సిలువ వేస్తారు. యూదుల మహా సభ క్రీస్తును పిలాతుకు అప్పగించడంలో, తలవని తలంపుగా, అన్య జనులచేతిలో మరణిస్తాడనే ప్రవచనాన్ని నెరవేర్చినవారై యున్నారు (యోహాను 12:32-34; మత్తయి 20:18, 19; మార్కు 10:33, 34లను చూడు).

"మరణము" అనే మాట అధిపతి దృష్టినాకర్షించింది; ఈ కేసు మరణ శిక్షకు సంబంధించిన నేరంతో కూడినదన్నట్టు పిలాతు దృష్టికి తేబడింది. అతడు ఎక్కువ సన్నిహితంగా క్రీస్తును పరీక్షిస్తున్నట్టున్నాడు. అధిపతి యేసును గూర్చి వినియుండవచ్చు.[40] క్రీస్తు భూ నివాసకాలంలో, రెండుసార్లు[41] ఆయన యూదయలో బహు విస్తారంగా సంచరించారు. అది పిలాతు ఏలుబడి ప్రాంతం. అయిదు దినాలకు ముందు, విజయోత్సవంతో ఆయన యెరూషలేములో ప్రవేశించడం - యూదా మతాధికారులతో వెనువెంట ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలు - తప్పక గుర్తింపు పొందక పోయి ఉండవు.[42] గడిచిన రాత్రి యేసును బంధించడానికి గాను పిలాతు అధికారంలో ఉండిన సైనికులను సహాయకులుగా పంపారు. "ఇంతకు ఈ మనిషి ఎవరు?" అనే ఆలోచనలు గవర్నరు

(అధిపతి) మనస్సులో దూసికొని పోయి ఉండవచ్చు.

తాము కల్పించిన మూడు రకాలైన నేరాలను ఆ నాయకులు పిలాతు ఎదుట ఉంచారు: "ఇతడు మా జనమును తిరగబడ ప్రేరేపించుచు, కైసరునకు పన్నియ్యవద్దనియు, తానే క్రీస్తును ఒక రాజుననియు చెప్పగా మేము వింటిమని ఆయన మీద నేరము మోపసాగిరి" (లూకా 23:2). మొదటి ఫిర్యాదు తేటగా లేదు; రెండవది అసత్యం (మత్తయి 22:17-21), యేసు రాజు అనే మూడవది తప్పుదారి పట్టిస్తుంది (మత్తయి 2:2; 21:5; 27:11). రాజు అని క్రీస్తును గూర్చి తెలిపింది రాజకీయంగా కాదు. ఆయన మీద పెట్టబడిన ఏ నేరం విషయంలో క్రీస్తు న్యాయ నిరూపణ చేసికోనందుకు పిలాతు ఆశ్చర్యపడ్డాడు (మత్తయి 27:12-14; మార్కు 15:4, 5; యెషయా 53:7ను చూడు).

పిలాతు తన ఆలోచనా మండపానికి వెళ్లి, యేసును తన యొద్దకు తెప్పించుకున్నాడు (యోహాను 18:33ఎ). యేసు రాజని చెప్పుకున్నాడా లేదా అనేది పిలాతుకు అక్కర కలిగించింది. "నీవు యూదుల రాజువా?" అని పిలాతు ఆయనను అడిగాడు (మత్తయి 27:11ఎ; యోహాను 18:33బి). "నీవన్నట్టే"నంటూ, క్రీస్తు నిశ్చయమైన ధోరణిలో బదులిచ్చారు (మత్తయి 27:11బి; మార్కు 15:2; 1 తిమోతి 6:13లను చూడు).[43]

అప్పుడు క్రీస్తు పిలాతును ఒక ప్రశ్న యిలా అడిగారు: "-నీ అంతట నీవే యీ మాట అనుచున్నావా? లేక యితరులు నీతో నన్ను గూర్చి యిది చెప్పిరా?" (యోహాను 18:34). ఈ దోషారోపణ ఏ మూలం నుండి వచ్చిందో ఆలోచించుమని ఆయన ఆ ఏలికను అడిగియుండవచ్చు.[44] రోము యొక్క శాంతికి యేసు ముప్పా, కాదా అనే సంగతి ఎవనికైనా తెలిసి యుంటే, అది అధిపతికే తెలిసియుండాలి. కాని, ఈ నేరారోపణ యూదా నాయకులవలన చేయబడింది, గనుక ఆ పుకారు అనుమానించదగిందై యుంది. రోమా సామ్రాజ్య శాంతికి సన్‌హెడ్రిన్ ఎక్కువ అక్కర కనుపరచింది కాదు.

ఆ నేరారోపణ యూదులవలన కలిగిందన్న సమాచారాన్ని అతడు గుర్తించాడు. వారిని రేపడానికి తాను ఏమి చేశారో, దాన్ని వివరించుమని పిలాతు క్రీస్తును కోరాడు (యోహాను 18:35). క్రీస్తు ఆ ప్రశ్నకు బదులిచ్చారు, కాని అది రోమా అధికారికి అర్థమయ్యేరూపంలో కాదు: "నా రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదు" (యోహాను 18:36ఎ). ఇంతకు సమస్యకు కేంద్రమిదే: క్రీస్తు రాజకీయమైన రాజుగా, "ఈ లోక" సంబంధమైన ఖడ్గం తిప్పే రాజుగా ఉంటాడని యూదులు కనిపెట్టి, అలా ఉండనందుకే వారాయనను నిరాకరించారు (మత్తయి 21:42).

తన రాజ్యము ఈ లోక సంబంధమైనది కాదనడానికి క్రీస్తు ఒక రుజువునిచ్చారు: "-నా రాజ్యము ఈ లోకసంబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహ సంబంధమైనది కాదు" (యోహాను 18:36బి).[45] ఎగోలు పోయిన (ఆశ్చర్యపడిన) పిలాతు తన ప్రశ్నను మరో విధంగా - "నీవు రాజువా?" (యోహాను 18:37ఎ) అని అడిగాడు, అందుకు యేసు - "నీవన్నట్టు నేను రాజునే; సత్యమును గూర్చి సాక్ష్య మిచ్చుటకు నేను పుట్టితిని ; ఇందు నిమిత్తమే యీ లోకమునకు వచ్చితిని, సత్య సంబంధియైన ప్రతివాడును నా మాట వినుననెను"

(యోహాను 18:37బి).

దోషారోపణ చేయబడిన వ్యక్తికిని, న్యాయాధిపతికిని మధ్య జరుగుతున్న సంభాషణను గూర్చి ఆలోచించు: ఆయన ఎవరైయున్నారో అధిపతి తీవ్రంగా ఆలోచించడానికిని, తన జీవితాన్ని మార్చుకొనడానికిని పిలాతుకు ఒక అవకాశం యివ్వబడింది. అయితే, విషాదకరంగా, లోకజ్ఞానియైన ఆ అధిపతి, “–సత్యమనగా ఏమిటి?” అని అడిగి వెడలి పోయాడు (యోహాను 18:38ఎ).[46] “సత్యమనగా ఏమిటి?” అని “పరిహాసం చేస్తూ పిలాతు జవాబు కొరకు వేచియుండలేదు” అని Francis Bacon రాశాడు.[47]

యేసు ఎవరో పిలాతు గ్రహించలేదు, కాని ఆయన మరణానికి తగిన ఏ తప్పిదము చేయలేదని మాత్రం అర్థం చేసికొన్నాడు. పిలాతు బయటనున్న యూదుల యొద్దకు తిరిగి వెళ్లి – “అతనియందు ఏ దోషము నాకు కనబడలేదు” అని తన అభిప్రాయాన్ని ప్రకటించాడు (యోహాను 18:38బి). తన తీర్మానం క్రీస్తు శత్రువుల నోళ్లుమూయిస్తుందని పేతురు తలంచియుంటే, అతడు వారిని అపార్థం చేసికొన్నాడు. వారి స్వరాలు పెద్దగా ఎత్తబడి తిరుగుబాటుకు ఆయన ప్రేరేపిస్తున్నట్టు నేరం మోపాయనడంలో సందేహం లేదు. తనకు ఏ దోషము కానరాలేదన్నా వారు ఊరుకోరు : “–ఇతడు గలిలయ దేశము మొదలుకొని ఇంతవరకును యూదయ దేశమందంతట ఉపదేశించుచు ప్రజలను రేపుచున్నాడని మరింత పట్టుదలగా చెప్పిరి” (లూకా 23:5).

వారి కేకలు పిలాతును సందిగ్ధంలో పడవేశాయి. ఒకవైపు యేసు “దోషికాడని” అతడు ప్రకటించాడు, గనుక వెంటనే ఆయనను విడుదల చేసి ఉండవలసింది. మరోవైపు, యూదులతో అంతకంటే ఎక్కువ విరోధులుగా చేసికోకూడదని అతడు కోరుకున్నాడు. పిలాతు ఈలాటి దురవస్థలో ఎందుకు చిక్కుకున్నాడో తెలిసికొనడానికి పూర్వగాధకొంత ఎరుగవలసియుంటుంది. అధిపతి యొక్క అతిప్రాముఖ్యమైన బాధ్యత శాంతిని కాపాడడం. అయితే యూదయలో పిలాతు యొక్క పరిపాలన కలహాలతో, కల్లోలాలతో కుంటుపడుతూ కొనసాగింది. రక్తపాతము సహ జరిగింది (లూకా 13:1).[48] ఇంకొక్క కల్లోలము రేగిందంటే, అతడు రోముకు పిలువనంపబడే అపాయముంది. సాధ్యమైతే మాత్రం యూదులను సంతోషపెట్టడం రాజకీయంగా పిలాతుకు ప్రయోజనకరం.

క్రీస్తును గూర్చి నిర్ణయం తీసికొని దానికి కట్టుబడి యుండడంలో కష్టాన్ని ఎదుర్కొన్నవారిలో పిలాతు మొదటివాడూ కాదూ, చివరివాడూ కాదు. ప్రభువు కొరకు నిలవాలని అనేకులకు తెలుసు అయినా ఏది రైటో దాన్ని చేయడానికి నేడును కొందరికి ధైర్యం లేదు. వారు కుటుంబాన్నో, స్నేహితులనో లేక సాటిపనివారినో క్రీస్తును బట్టి విరోధులనుగా చేసికొనడానికి యిష్టపడరు, “–యెన్నాళ్ల మట్టుకు మీరు రెండు తలంపుల మధ్య తడబడుచుందురు?” (1 రాజులు 18:21). యేసు ప్రభువైయున్న యెడల, ఆయనను వెంబడించండి.

“గలిలయ మొదలుకొని” యేసు ప్రజలను రేపుతున్నట్టు యూదుల అధికారులు సూచిస్తున్నారు (లూకా 23:5). పిలాతు దానిని విన్నప్పుడు, తన క్లిష్ట సమస్యకు పరిష్కారం కనుగొన్నట్టు తలంచాడు : “–ఈ మనుష్యుడు గలిలయుడా అని అడిగి” [లూకా 3:1 చూడు] ఆయన హేరోదు అధికారము క్రింద ఉన్న ప్రదేశపువాడని తెలిసికొని

హేరోదునొద్దకు ఆయనను పంపెను. హేరోదు ఆ దినములలో యెరూషలేములో ఉండెను" (లూకా 23:6, 7). ఏదియెలాగున్నా, పిలాతు తన సమస్యను పరిష్కరించుకో లేదు, కాని దాన్ని పొడిగించుకున్నాడు. "యేసుతో నేను ఏమి చేతును?" అనే ప్రశ్ననుండి తప్పించుకునే మార్గము లేదు.

## ముగింపు

రోమీయుల విచారణను గూర్చిన మన స్టడీ తరువాత పాఠంలో ముగిస్తాం, అయితే, క్రీస్తును ఎదుర్కొన్న ప్రతి వ్యక్తి ఆయనను ఏమి చేస్తాడు అనే వాస్తవాన్ని నిర్ణయించుకోవలసి వస్తుందని మాత్రం చూచాం. నీవు కూడా తీర్మానం చేసికోవాలని ముగించక ముందు నీకు చెప్పగోరుతున్నా. చాలాకాలం కిందట, క్రీస్తు పిలాతు ఎదుట నిలిచారు – ఆయన జీవితము, ఆయన కలిగియున్నది నీ యెదుట నిలువబడినట్టు యోచించు. "యేసుతో నేనేమి చేతును?" అనే ప్రశ్నకు జవాబు చెప్పే నీ తరుణమిది.

యేసును నీవేమి చేస్తావ్?
ప్రశ్న నీకు వచ్చింది!
నీవు జవాబు యివ్వవలసియుంది,
నీవు ఏదో ఒకటి చేయవలసి ఉంది.

"యేసుతో నీవు ఏమి చేస్తావ్?"
అది పగలుగాని రాత్రిగాని వస్తుంది;
పొడువబడిన చేతులు పైకి లేపి,
ఆయన వేచియున్నాడు [;] నీవేమి చెప్పుతావ్?

అది ఏమై ఉంటుంది?
అది ఏమై ఉంటుంది?
నీ జవాబు ఏమైయుంటుంది?
యేసుతో నీవేమి చేస్తావ్?
ఓ, నీ జవాబు ఏమైయుంది?[49]

## నోట్సు

"యేసుతో నీవేమి చేస్తావ్?" అనే పాట నీకు పరిచయముంటే దానిని ఉపయోగించు. William Banowsky ప్రసంగం "తప్పించుకొనలేని క్రీస్తు" అనే దానిలో సిలువను గూర్చిన నిర్ణయాలు చేసికొనేలా చిత్రించబడింది.[50] సత్యమా లేక పారంపర్యమా; క్రీస్తా లేక జనుల గుంపా ; మనస్సాక్షియా లేక కైసరా ; దేవుడా లేక అహమా, ఒప్పుకొనడమా లేక సిలువేయడమా?.[51]

"నీ తీర్మానమేమి?" అనే ప్రసంగం ఈ పాఠాలకు ఫాలో అప్‌గా ఉద్దేశింపబడింది. దానికి సంబంధించి కొన్ని ఐడియాలు యిక్కడను తరువాత పాఠంలోను ఉన్నాయి. పేతురు ప్రభువును ఎరుగననడం అనేక ప్రసంగాలకు ఆధారంగా ఉంది.

ప్రభువును ఎరుగననడంలో పేతురు అడుగులు ఎలా క్రిందికి దిగాయో, తాను పునరుద్ధరించబడడంలో అతని కాళ్లు అలా పైకి ఎక్కాయి. మరో విధానం – పేతురు ఎరుగనన్నది, యూదా అప్పగించిన దానితో పోల్చడం. పేతురు మారుమనస్సు రక్షణకును, యూదా దుఃఖం అతని ఆత్మహత్యకును దారితీశాయి.

"దయ్యపు మంటవద్ద చలికాచుకొనడం" (మార్కు 14:54) మనలను శోధించే పరిస్థితుల నుండి దూరంగా ఉండడం "నీవు మాట్లాడే విధానం నిన్ను పట్టిస్తుంది" (మత్తయి 26:73; నాలుక) "యేసు లోకమునకు ఎందుకు వచ్చినట్టు?" (యోహాను 18:37; మత్తయి 5:17; 9:12, 13; 10:34; మార్కు 10:45; లూకా 19:10; యోహాను 6:38; 10:10; 12:27, 28, 46, 47). "సత్యమనగా ఏమిటి?" (యోహాను 18:38; యోహాను 17:17). పేతురు శీలాన్ని కూడ ప్రసంగంగా ఉపయోగించ వచ్చు.

---

సూచనలు

[1]ఈ పాఠం ముఖ్యమైనదైనందున రెండు భాగాలలో పూర్తిచేయుచున్నాను. నీవు నలభై వారాల పట్టికను కొనసాగించవలసినయెడల ఈ రెండు భాగాలను కలపవలసిన అవసరం ఉంది. సమయముతో నిమిత్తము లేకపోతే రెండు తరగతులలో ఈ పాఠమును చర్చించవచ్చు. [2]"ప్రభువును అమ్ముకొనడమంటే," ప్రభువు కంటె ఎక్కువ ముఖ్యమైనది (విలువైనది) ఉన్నట్టు భావించడం ఆయన కంటె వాటిని ముందు పెట్టడం అని భావం. [3]వివరాలకు "కోడి కూసినప్పుడు" అనే పాఠమును "యజమానుని కలుసుకో" లో చూడు. [4]యోహాను 18:15–18లో పేరుచెప్పబడని శిష్యుడు యోహానేనని భావించ బడుతుంది. [5]తనయొద్ద నుండి తన శిష్యులను పోనిమ్మని తన్ను పట్టుకున్నవారితో ప్రభువు చెప్పారు (యోహాను 18:8). "దూరం" నుండి ఆయనను అప్పుడు వెంబడింపనవసర ముంటుందా? [6]యోహాను 18:15లో యోహాను ప్రధాన యాజకునికి నెరవైనవాడైనట్టును, 16వ వచనంలో ఆ యింటకి సంబంధించిన వారికి ఎరుకైన వాడైనట్టును సూచింపబడింది. యోహాను గత చరిత్రలో కయప కొంత పరిచయం కలిగియుండినట్టు అపో. 4:5–7, 13 సూచిస్తుంది. [7]పేతురు చలిమంట వద్ద ఉంటే యోహాను ఎక్కడున్నాడు? మనకు తెలియదు. [8]యోహాను 18:25లో పేతురు "నిలిచి చలి కాచుకొనుచుండెను" అని ఉంది. [9]"కోడి రెండు సార్లు కూయక మునుపు" అని మార్కు 14:30 అంటుంది. సమస్య లేదు. [10]ఎరుగననిన దానికి సంబంధించి సరియైన అసలైన క్రమం మనకు తెలియదు.

[11]పై కప్పు పై వ్రేలాడువాటిని యిది సూచిస్తుంది. [12]మార్కు 14:68 చివరిలో, "అంతట కోడికూసెను" అని ఉంది. ముందొకసారి కోడి కూసిందన్నమాట (మార్కు 14:72). [13]"ఆనబెట్టుట" అనేది యూదులు చట్టప్రకారం ఉపయోగించే ప్రమాణాలు కాకపోవచ్చు. [14]అపవాది వానిని "కఠినం" చేస్తున్నట్టున్నాడు. (లూకా 22:31 పై వ్యాఖ్యానాన్ని "క్రీస్తు జీవితం, 6"లో చూడు). [15]"వెంటనే కోడి రెండవ మారు కూసెను" అని మార్కు 14:72ఎ అంటుంది. [16]"కోడి రెండు సార్లు కూయకముందు" అని మార్కు 14:72బి అంటుంది. [17]మత్తయి 10:33; 2 తిమోతి. 2:12 ప్రభువును ఎరుగననడానికి సంబంధించి చూడు. [18]"నీ తీర్మానమేమి?" అనే పాఠమును చూడు. [19]ప్రధాన యాజకుని యింటి దగ్గరనుండి మహా సభ కూడు స్థలం కొంత దూరంలో ఉంది, రాత్రివేళ నడిచిన సభ అయిన తరువాత యేసు అక్కడికి నడిపింపబడుతాడు. ఏదియేమైనా ఆ స్థలమును గూర్చి పలువురికి పలు అభిప్రాయాలు ఉన్నాయి. గతములో స్త్రీల ఆవరణమునకు దగ్గరలోని దేవాలయపు కాంప్లక్స్ అంటారు. అయితే ఇప్పుడు దేవాలయపు వెలుపల ఉండవచ్చునని కొందరు నమ్ముతారు ("క్రీస్తు జీవితం, 1"లోని దేవాలయపు పటమును చూడు). [20]"మహా సభవారందరు" కూడినట్టు మార్కు 15:1 అంటుంది. అందులో నీకొదేమును, అరిమత్తయయి యోసేపును ఉండియుండవచ్చు (యోహాను 7:50; లూకా 23:50, 51).

[21]మెస్సీయను గూర్చి పాతనిబంధన ఏమి బోధించిందో అతడు ప్రశ్నలు అడిగియుండవచ్చు, తన జీవితం ఆ ప్రవచనాలను ఎలా నెరవేర్చిందో కూడ అడిగియుండవచ్చు. అయినా వారు బదులుచెప్ప నిరాకరిస్తారని ఆయనకు తెలుసు (మత్తయి 22:41–46ఎ). [22]మత్తయి 26:64పై వివరాలకు "యూదయాలో నిద్రలేమి" అనే పాఠమును చూడు. [23]"నేనేయని నీవు అంటున్నావ్" అని గ్రీకు మూలంలో ఉంది (KJVచూడు). [24]మహా సభవారు సీరియస్‌గా ఉన్నారు కాని, వారి ప్రతిపాదనలో తమాషా ఉంది: వారికి సాక్షులు లేరు. క్రీస్తే సాక్ష్యమియ్యకపోయి ఉంటే, వారికి ఆ ఉదయాన

ఏ సాక్ష్యముండేది కాదు. [25]ఈ వివరణలో చెప్పక పోయినప్పటికి, రాజకీయమైన నేరాన్ని మోపడానికి ప్రయత్నించడమే మహా సభలోని ప్రధాన వ్యవహారమైయింది. యేసును పిలాతు యెదుట నిలుపుటకు యిది అవసరమైయింది. [26]తరువాత, చట్ట విరుద్ధంగా వారు స్తెఫనును రాళ్లతో కొట్టి చంపారు (అపొ. 6:8–7:60). ఇక్కడైతే చట్టబద్ధంగా ఉన్నట్టు వారు చూపగోరారు. (యోహాను 19:31 పై వ్యాఖ్యానాన్ని "క్రీస్తు జీవితం, 7"లో చూడు). [27]మహా సభవారు క్రీస్తును తీర్పు తీర్చినప్పుడు యూదా ఆత్మహత్య చేసికొన్నట్టు కొన్ని పొందికలు సూచిస్తున్నాయి. మత్తయి పెట్టింది అక్కడన్నట్టు కన్పిస్తుంది (మత్తయి 27:3–10). కథలోని కొన్ని వివరాలు తరువాత జరిగినట్టు చెప్పబడింది. ఉదాహరణకు: దేవాలయంలో సన్‌హెడ్రిన్ మరల ఉన్నట్టు చెప్పబడింది (5 వ.). పిలాతు క్రీస్తుకు సిలువ మరణం విధించిన తరువాత యూదా ఆ పని చేసినట్టు యింకా కొందరంటారు. [28]"క్రీస్తు జీవితం, 1"లో పిలాతు పూర్వ చరిత్రను చూడు. అనుబంధపు పాఠములో కూడ పిలాతును గూర్చి చదువు. [29]F. LaGard Smith, *The Narrated Bible in Chronological Order* (Eugene, Oreg.: Harvest House Publishers, 1984), 1470. [30]కొంతసేపైన తరువాత, క్రీస్తు పిలాతు ముందు రెండు మార్లు, హేరోదు ముందు ఒక్క సారి నిలిచిన తరువాత, అది రమారమి ఉదయం 6 గంటలని యోహాను సూచిస్తున్నాడు. సూర్యోదయానికి ముందే యూదులు పిలాతు నొద్దకు కొనివచ్చియుండ వచ్చు.

[31]రోమా అధిపతి యొక్క పాలస్తీనా కేంద్రం కైసరయ (అపొ. 23:33 చూడు). అయితే పండుగ సమయాల్లో హద్దులు తప్పే యూదులను అదుపులో పెట్టడానికి పిలాతు యెరూషలేములో క్యాంప్ వేశాడు. (యోహాను 19:14 పై నోట్సు చూడు). [32]కోటను గూర్చి జోసీఫస్ మాట్లాడుతూ, దాని విస్తృతిని బట్టి, అది రాజనగరుగా ఉంటుందని అన్నాడు (Josephus *Wars of the Jews* 5.5.8). [33]పిలాతు నివాసాన్ని గూర్చి *Archaeology and the New Testament* (Grand Rapids, Mich.: Baker Book House, 1991), 114-19)లో John McRay చర్చించాడు. [34]B.VanElderen, "Praetorium," *International Standard Bible Encyclopedia*, rev., gen. ed. Geoffrey W. Bromiley (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1986), 3:929. యూదుల పండుగ దినాల్లో కైసరియ నుండి రోమా సైనికులను ప్రత్యేకంగా తెచ్చుకొనేవారు. వారిని అంతోనియ కోటలో ఉంచేవారు (అపొ. 23:31–35). మత్తయి 27:27 ప్రకారం "ప్రెతోరియం" అంతోనియ కోటను సూచిస్తుంది. [35]యూదులు తమ్మును తాము శుద్ధీకరించుకొనడానికి ముందుగానే యెరూషలేమునకు వచ్చి చేరుకుంటారు (యోహాను 11:55; అపొ. 10:20). సామాన్యులైన యూదుల కంటె వారు ఏమి తీసిపోరని మతనాయకుల నమ్మకం. సామాన్యులైన యూదుల కంటె వారు ఏమి తీసిపోరని మతనాయకుల నమ్మకం. [36]"యూదుల పండుగలు" అనే పట్టికను "క్రీస్తు జీవితం, 1" పేజీ 82లో చూడు. మరియు "యేసు మరణించిన దినమేది" అనే పాఠమును "క్రీస్తు జీవితం, 7"లో చూడు. పస్కా, పులియని రొట్టెలు అనేవి తరచుగా ఒక దానికి బదులు ఒకదానిని వాడేవారు (లూకా 22:1 చూడు). యోహాను 18:28లో ప్రత్యేకమైన భోజనము సూచింప బడిందట.(Alfred Edersheim, *The Life and Times of Jesus the Messiah,* New Updated Version [Peabody, Mass.: Hendrickson Publishers, 1993], 865-66). [37]యేసు కొరకు రోమీయులు చేసిన తీర్పుల క్రమము తెలియదు. సాధ్యమైన రూపంలో ఇక్కడ కూర్చబడింది. [38]"క్రీస్తు జీవితం, 1" చూడు. [39]Theodor Mommsen, quoted in Bruce Corley, "Trial of Jesus," *Dictionary of Jesus and the Gospels,* eds. Joel B. Green and Scot McKnight (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 850. యోహాను 18:31బి లోని ప్రతిపాదనకు మినహాయింపు – అన్యజనుడు దేవాలయపు పరిశుద్ధ స్థలంలోనికి అతిక్రమించి వస్తే (అపొ. 21:27–31). [40]పిలాతు భార్య మాటల్లో (మత్తయి 27:19) క్రీస్తును గూర్చి వారికి కొంత పూర్వ సహవాసమున్నట్టు గోచరిస్తుంది.

[41]యూదయ పరిచర్యలో తొలి భాగం, గలిలయలో ఆయన పరిచర్య పిలాతు దృష్టిని ఆకర్షించేది "క్రీస్తు జీవితం, 1"లో మరియు "క్రీస్తు జీవితం, 4"ను చూడు. [42]"అందరు బదులు చెప్పవలసిన ప్రశ్న" అనే పాఠములోని 10వ ఫుట్ నోట్సును చూడు. [43]"అవి మీ మాటలు, నావి కావు" అని యేసు చెప్పినట్టు కొందరు నమ్ముతారు, అయితే హెబ్రీ పదములోని ఆయన సమాధానం "అవును" అని అర్థం. [44]యోహాను 18:34లోని యేసు ప్రశ్న పలు రకాలుగా వ్యాఖ్యానించబడింది. [45]ఆయన రాజ్యం "లోక సంబంధమైనది కాదు" అనే యేసువారి ప్రతిపాదన ఆయన భూమి మీదకొచ్చి భూసంబంధమైన రాజ్యమును స్థాపించును అని బోధించువారికి మూల వాక్యమైయుంది. ఈ వాక్యాన్ని బోధించడానికి వారు ఎక్కువ సమయాన్ని గడుపుతారు. [46]పిలాతు ప్రశ్న న్యాయమైన విచారణయన్నట్టు భావించబడింది …, నమ్మకం లేని వాని విచారణ … పరిహసించు ప్రశ్న. (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels* [Cincinnati: Standard Publishing Co., 1914],

707). పిలాతు ప్రశ్నలలో ఉద్దేశమేదైనకాని, జవాబు చెప్పడానికి పాత్రమైన దానినుండి బదులు పొందేవరకు అతడు వేచియుండలేదు (యోహాను 17:17). [47]Francis Bacon, "Essays [1625], Of Truth," quoted in *Bartlett's Familiar Quotations, Expanded Multimedia Edition* (Time Warner Electronic Publishing, 1995). [48]పిలాతు పై అనుబంధపు పాఠాన్ని చూడు. [49]John Robinson, "What Shall It Be?" *Songs of Faith and Praise,* comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994. [50]David Roper, "*The Day Christ Came (Again)*" *and Other Sermons* (Dallas: Christian Publishing Co., n.d.), 29-42.

[51]William S. Banowsky, *Sermons of William S. Banowsky,* Great Preachers of Today series, vol. 11, ed. J. D. Thomas (Abilene, Tex.: Biblical Research Press, 1967), 28-37.